అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కలెక్టర్ బీ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 23 : హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సిబ్బందికి సూచించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఫుడ్ సేఫ్టీపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, నాణ్యత పాటించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, రెసిడెన్షియల్ స్కూల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు బీఎస్ లత, గౌతమ్ రెడ్డి, జిల్లా బీసీ ఎస్సీ, వెల్ఫేర్, అధికారులు, ఆర్డీవోలు మధుసూదన్, జీ వాకర్‌రెడ్డి, శ్రీనివాస్, డీఆర్డీవో రఘువరన్, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

- మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ
- మంగెళ లో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

సారంగాపూర్, నవంబర్ 23 : గ్రామాల్లో బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ సూచించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణల పిలుపు మేరకు.. జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంతల ఆధ్వర్యంలో శనివారం బీర్‌పూర్ మండలంలోని మంగెళ గ్రామంలో నూతన బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు పనిచేయాలన్నారు. మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త ఒక సైనికునిలా పనిచేయాలన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మంగెళ గ్రామ కమిటీని నాయకులు ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గురునాథం మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా అర్రె నారాయణ, ఉపాధ్యక్షులుగా నారపాక గంగరాజం, మోతే లింగయ్య, ప్రచార కార్యదర్శిగా చుంచు అరుణ్, కార్యదర్శులుగా పాసే కొమురయ్య, గురునాథం నడిపి మల్లేశంతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నేరెళ్ల సుమన్ గౌడ్, మాజీ విండో చైర్మన్ మెరుగు రాజేశం, జక్కుల వెంకటేశ్, వొల్లాల శేఖర్, రాంచంద్రం పాల్గొన్నారు.

మంగెళలో బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేసి, మాట్లాడుతున్న నాయకులు

దుకాణాల తనిఖీ

మెట్‌పల్లి, నవంబర్ 23 : పట్టణంలోని పలు కిరాణ దుకాణాలపై మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత దుకాణాల యజమానులకు రూ. 4 వేలు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, విష్ణు, ముజీబ్, ప్రవీణ్, విజయ్, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన..

కోరుట్ల, నవంబర్ 23 : పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెట్‌పల్లిలోని అగ్నిమాపక కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫైర్ ఇంజిన్ వాహన ప్రత్యేకత, సిబ్బంది విధులు, అత్యవసర పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలు ఆర్పే విధానం, అగ్ని ప్రమాదాల నివారణ, తదితర అంశాలపై అధికారులు విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, అధ్యాపకులు జగన్, మహేశ్, విద్యార్థులు ఉన్నారు.

వ్యక్తిపై దాడి కేసులో పలువురి అరెస్ట్

జగిత్యాల రూరల్, నవంబర్ 23 : తిమ్మాపూర్‌కు చెందిన దుబ్బాక రమేశ్‌పై దాడికి పాల్పడ్డ పలువురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై సధాకర్ తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ కు చెందిన దుబ్బాక రమేశ్ ఈ నెల 20న తిమ్మాపూర్ శివారులో మార్నింగ్ వాకింగ్ చేస్తుండగా దాడికి పాల్పడిన తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎలేటి మోహన్ రెడ్డి, శేర్ల శ్రీకాంత్, భూపతి నాగరాజ, చెన్ని ఓంకార్‌ను అరెస్ట్ చేసి, దాడి సమయంలో వినియోగించిన కారు, స్కూటీని సీజ్ చేశామన్నారు. దాడికి పాల్పడ్డ మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, త్వరలో వారిని కూడా పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

37వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు

కోరుట్ల రూరల్, నవంబర్ 23 : మండలంలోని 12 గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి 37,370 క్వింటాళ్లు ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఏపీఎం శంకర్ శనివారం తెలిపారు. ఈ మేరకు 12 గ్రామాల్లో 389 రైతుల నుంచి 37,370 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోళ్లు చేసి, రైసు మిల్లులకు తరలిస్తున్నట్లు, రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేయనున్నట్లు ఆయన వివరించారు.

గుల్లకోట విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

వెల్గటూర్, నవంబర్ 23 : ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన గొల్లపల్లి మణితేజ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయుడు రాంచందర్, పీఈటీ సాయికుమార్ శనివారం తెలిపారు. ఈ నెల 8 నుంచి 10 వరకు అండర్ 14 హ్యాండ్‌బాల్ పోటీల్లో మణితేజ ప్రతిభ చూపి ఈ నెల 25 నుంచి 29 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

బీటులో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, నవంబర్ 22 : జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం మక్కలకు క్వింటాల్‌కు కనిష్ట ధర 2025, గరిష్ట ధర 2222 పలికిందని మార్కెట్ కార్యదర్శి టీ రాజశేఖర్ తెలిపారు. అదే విధంగా ఎంటీయూ 1010 రకం వరి ధాన్యానికి రూ. 1950 – 2180, బీపీటీకి రూ. 2300 – 2300, హెచ్ఎంటీకి రూ. 2250 – 2250, జేఎస్ఆర్‌కు రూ. 2000 – 2873 చొప్పున ధరలు లభించినట్లు వివరించారు.

జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

రాయికల్, నవంబర్ 23 : మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం వాలీబాల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు 27 జట్లు పాల్గొన్నాయి. రెండు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్ సుతారి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేశ్ తదితరులున్నారు.

వీధి కుక్కల పట్టివేత

కోరుట్ల, నవంబర్ 23 : పట్టణంలోని నాలుగో వార్డులో శనివారం మున్సిపల్ ఆధ్వర్యంలో వీధి కుక్కలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా స్థానికంగా వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పలు కాలనీల్లో కుక్కుల బెడద ఎక్కువగా ఉంది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుక్కలను పట్టుకుని జగిత్యాల ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌కు తరలించారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి, శానీటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు కౌన్సిలరు గణేశ్ ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కోరుట్ల రూరల్, నవంబర్ 23 : మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఆరెకటికె సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్ ఇట్యాల కిషన్‌కు మండల ఆరెకటికె సంఘ అధ్యక్షుడు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సంఘ సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు గ్రామంలో ఆరెకటికె సంఘ సభ్యులు సమావేశానికి ఏర్పాటు చేసుకునేందుకు సంఘ భవనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం స్థలాన్ని తమకు కేటాయించాలని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. సంఘ సభ్యులున్నారు.

జ్యోతి ప్లేస్కూల్‌లో వింటర్ కార్నివాల్

జగిత్యాల, నవంబర్ 23 : జిల్లా కేంద్రంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్‌ప్లే స్కూల్లో వింటర్ 'కార్నివాల్' నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు చలికాలంపై వివరించారు. చలికాలంలో పగటి సమయం తక్కువగా ఉంటుందని, రాత్రి సమయం ఎక్కువగా ఉంటుందని, అలాగే శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర వాటిపై విద్యార్థులకు వివరించారు. పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోదావరినదికి హారతి ఇస్తున్న పండితులు, భక్తులు

కనుల పండువలా గోదావరినదికి హారతి..

ధర్మపురి, నవంబర్ 23 : ధర్మపురి క్షేత్రంలో గోదావరిమాతకు హారతి కార్యక్రమం 22వ రోజు శనివారం వైభవంగా జరిగింది. ముందుగా లక్ష్మీనర్సింహ స్వామివారి దేవస్థానం నుంచి మేళతాళాల మధ్య గోదావరినది వరకు వేద పండితులు, అర్చకులు, భక్తులు శోభాయాత్రగా చేరుకున్నారు. గోదావరి పుష్కరఘాట్‌పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులు భక్తులతో కలిసి గోదావరినదికి హారతిపట్టారు. అనంతరం మహిళలు నదిలో కార్తీక దీపాలను వదిలారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు తదితరులున్నారు.

భక్తుల రద్దీ..

ధర్మపురి క్షేత్రంలో భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతా

రాష్ట్ర ట్రస్మా గౌరవ సలహాదారు, ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్‌రావు

ధర్మపురి, నవంబర్ 23 : ఒక్క అవకాశం ఇస్తే విద్యావంతులకు, తెలంగాణ సబ్బండ వర్గాలకు న్యాయం చేయడానికి శాయశక్తులా పోరాటం చేస్తానని పట్టబద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి, రాష్ట్ర ట్రస్మా గౌరవ సలహాదారు యాదగిరి శేఖర్‌రావ్ అన్నారు. శనివారం ఆయన పట్టబద్రుల ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ధర్మపురికి వచ్చి లక్ష్మీనర్సింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ట్రస్మా గౌరవసలహాదారు రామకిష్టయ్య, జగిత్యాల జిల్లా ట్రస్మా గౌరవాధ్యక్షుడు దినేశ్, ధర్మపురి మండలాధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, శ్యాంసుందర్, సతీశ్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
BUSINESS OFFER
★సిబిల్ స్కోర్ పెంచబడును ఇంటి పై లోన్ / ఓపెన్ ప్లాట్ లోన్ / బిజినెస్ లోన్/పర్సనల్ లోన్ సంప్రదించండి: పెద్దపల్లి సెల్: 9346756075
NTK-325450

జన్మదినం మార్పు

తునుకుల ప్రవీణ్‌కుమార్ S/o. తునుకుల సారయ్య గ్రా॥ చెల్పూర్, మం॥ హుజురాబాద్ , జి॥కరీంనగర్ ఆధార్ నెం॥ 870696883656, వృత్తి: ఆర్మి సైనికుడు నెం॥ 15808315M, ర్యాంక్ L/NK, 23, Rastriya Rifilas (unit 145 ad Regiment (SP) Army Air Defence) నాయొక్క 01-07-1976, 01-06-1966, తల్లిదండ్రుల జన్మదినం సర్వీస్ బుక్‌లో తప్పుగా నమోదు కాబడినవి. ఆధార్ కార్డు ప్రకారం తల్లి తునుకుల మణెమ్మ జన్మదినం 01-01-1976 మరియు తండ్రి తునుకుల సారయ్య ఆధార్ కార్డు ప్రకారం జన్మదినం 01-01-1966 సరియైనవి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

వృద్ధులను వేదిస్తే చర్యలు

మెట్‌పల్లి డీఎస్పీ రాములు

మెట్‌పల్లి, నవంబర్ 23 : వృద్ధులను వేదిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రాములు హెచ్చరించారు. ఇటీవల డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయనను వయోవృద్ధుల సంఘం జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ వృద్ధుల క్షేమాన్ని విస్మరించరాదని, ఎవరైనా వారసులు సరిగా పోషించకున్నా, వేదింపులకు గురిచేసినా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రకాశ్‌రావు, ఒజ్జెల బుచ్చిరెడ్డి, సొడాల కమలాకర్, ప్రభాకర్‌రావు, శివానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి

మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్

ఇబ్రహీంపట్నం, నవంబర్ 23 : ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. శనివారం మండలంలోని అమ్మక్కపేట, ఇబ్రహీంపట్నం, తిమ్మాపూర్, ఫకీర్‌కొండాపూర్ గ్రామాల్లో ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించే ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో 1-1-2025 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు, సవరణ, తీసివేయుట, వాటిని సక్రమంగా నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో బీఎల్‌వోలు డోర్ టూ డోర్ సర్వే చేసిన సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. అమ్మక్కపేటలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులు చేస్తున్న విద్యా బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, నిర్వాహకుల నుంచి ధాన్యం కొనుగోలు, నమోదు రిజిస్ట్రార్‌ను పరిశీలించి, పలు సూచనలిచ్చారు. ధాన్యం వెను వెంటనే కొనగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు జనార్దన్, అంగన్‌వాడీలు రామలక్ష్మి, నవనీత, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులున్నారు.

ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

వెల్గటూర్, నవంబర్ 23 : మండలంలోని కొత్తపల్లి శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుక్కలగూడూర్ గ్రామానికి చెందిన నల్లపు అవినాస్ (19) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూర్ గ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు బైక్‌పై పని నిమిత్తం రాయపట్నం వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో కొత్తపల్లికి చెందిన ట్రాక్టర్‌కు ఢీకొన్నారు. కాగా, ప్రమాదంలో నల్లపు అవినాష్‌కు తీవ్ర గాయాలై మృతి చెందాడు. కే సాగర్, బీ సాగర్‌కు గాయాలు కాగా, కరీంనగర్ దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు

మెట్‌పల్లి: కేక్ కట్ చేస్తున్న ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నాయకులు

మేడిపల్లి, నవంబర్ 23 : మండలంలోని వెంకట్రావుపేటలో శనివారం బీఆర్ఎస్ నాయకులు రేపల్లె శివ ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బంగారు దీపక్, బీఆర్ఎస్ నాయకులు నజీర్, శేఖర్, మల్లారెడ్డి, రమేశ్, తిరుపతి, రవీందర్, గంగాధర్, రాజు, నర్సయ్య పాల్గొన్నారు.

మెట్‌పల్లి, నవంబర్ 23 : మెట్‌పల్లి పట్టణంలో ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సంక్షేమ విద్యా సంస్థల మాజీ కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. గురుకులాలను బలోపేతం చేయడంలో, పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నాయకులు గోరుమంతుల సురేందర్, తరి స్వామి, అరవింద్, భూమేశ్వర్, శ్రీనివాస్, రాజమోహన్, రాజేశ్, రమేశ్, రవి, నారాయణ పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవ సంబురాలు

కథలాపూర్/కోరుట్ల, నవంబర్ 23: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై శనివారం పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద బీజేపీ శ్రేణులు విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టారు. నాయకులు వెంకటేశ్, వాసు, ధనుంజయ్, ప్రసాద్, తదితరులున్నారు. కథలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబురాలు నిర్వహించారు. బీజేపీ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, గడ్డం జీవన్‌రెడ్డి, కథలాపూర్ మహేశ్, గంగాధర్, మహేశ్, శాంతరాం, శ్రీకర్, ప్రసాద్, రాజారెడ్డి, రవీందర్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మల్యాల, నవంబర్ 23 : మండలంలోని గొల్లపల్లికి చెందిన సుమన్ అనే వ్యక్తి అనారోగ్యంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రామన్నపేట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ హెల్పింగ్ హ్యాండ్ బృందం సభ్యులు రూ. 20 వేల బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం శనివారం అందజేశారు. సుమన్ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో సాయం చేసినట్లు వారు తెలిపారు.

కొనుగోళ్లలో జాప్యం వద్దు

సారంగాపూర్, నవంబర్ 23 : కొనుగోళ్లలో జాప్యం వద్దని తహసీల్దార్ జమీర్ సూచించారు. శనివారం మండలంలోని పెంబట్ల, కోనాపూర్, లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి, అర్పల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల వివరాలను ధాన్యం వివరాలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేసి, ట్యాబ్‌లో డేటా ఎంట్రీ చేయాలన్నారు. కొనుగోళ్లలో జాప్యం చేయకుండా వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బాస్కర్ రావు, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్, శ్రీకాంత్, ఆయా కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మల్యాల, నవంబర్ 23 : మండలంలోని పోతారం పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి, జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఈ క్రమంలోనే పోతారంలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం వరిధాన్యం కొనుగోలు చేసిన వివరాలు, ధాన్యం మిల్లులకు తరలించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా సహకార అధికారిగా మనోజ్ కుమార్ తొలిసారిగా పోతారం వచ్చినందున సహకార సంఘ చైర్మన్ సాగర్‌రావు సన్మానించారు. సీఈవో గంగాధర్, సిబ్బంది జనార్దన్, శిరీష తదితరులున్నారు.

నూతన కమిటీ నియామకం

కోరుట్ల, నవంబర్ 23: అమెచ్యూర్ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియోషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి ఐలయ్య సమక్షంలో జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటీ చైర్మన్‌గా లింగయ్య, మొగిలి, ఉపాధ్యక్షులుగా మోయిజ్, ప్రవీన్‌కుమార్, సలహదారులుగా రమేశ్, హరీశ్, నవీన్, వికాస్‌రావు, నరేశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియోషన్ ప్రతినిధులు తెలిపారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌కు స్థల పరిశీలన

కథలాపూర్, నవంబర్ 23: మండలంలోని సిరికొండలో కొత్తగా 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కాగా.. దీని కోసం స్థలాన్ని ట్రాన్స్‌కో అధికారులు శనివారం స్థలాన్ని పరిశీలించారు. గ్రామ శివారులో సబ్‌స్టేషన్ కోసం స్థలం ఇచ్చేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. స్థలాన్ని ట్రాన్స్‌కో అధికారులు పరిశీలించి, కొలతలు వేయించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ట్రాన్స్‌కో డీఈ రాజబ్రహ్మచారి, ఏడీఈ రఘుపతి, ఏఈలు మునీందర్‌రెడ్డి, దివాకర్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా బాబా జయంతోత్సవాలు

కోరుట్ల, నవంబర్ 23: పట్టణంలో శ్రీభగవాన్ సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పుట్టపర్తి సత్య సాయిబాబా 99వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయిబాబా మందిరంలో బాబా విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. ఇక్కడ ట్రస్ట్ ఫౌండర్ మాణిక్యం, సభ్యులు ఆనంద్, సత్యనారాయణ, సదానందం, సదాశివరాజు, రూపలత, అశోక్ ఉన్నారు.

జగిత్యాల, నవంబర్ 23 : జిల్లా కేంద్రంలోని భగవాన్ సత్య సాయిబాబా మందిరంలో అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం మందిరంలో సామూహిక శ్రీ సత్య సాయి సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్జి సుగాల నారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఐకేపీ కార్యక్రమాలను వేగవంతం చేయాలి

జగిత్యాల రూరల్, నవంబర్ 23: ఐకేపీ ద్వారా అమలు చేసే కార్యక్రమాలన్నింటిని వేగవంతం చేయాలని జిల్లా ఫైనాన్స్ డీపీఎం విజయ భారతి అన్నారు. శనివారం మండలంలోని ఐకేపీ కార్యాలయంలో మండల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సంఘాలు, స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారాం, మరియా, రవీందర్, విద్యాసగర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

కోరుట్ల, నవంబర్ 23 : పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతి మాత ఆలయ అభివృ